తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, నవంబర్ 02, 2025 | సంపుటి-1 సంచిక-320 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily



తెలంగాణకే తలమానికంగా...

# నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్

వివరాలు 7లో

## టూరిస్ట్ హబ్‌గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కును తీర్చిదిద్దుతాం

- ప్రకృతి ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ

తెలంగాణకే తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్ ను తీర్చిదిద్దినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం మెదక్ ఎంపి రఘునందన్ రావ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ప్రకృతి ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎకో పార్క్ యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు. పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.

మెదక్ ప్రతినిధి /నర్సాపూర్ (సిరి న్యూస్)

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ప్రముఖులు

### తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన నేతలు



2



## రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




10




## పర్యావరణ అనుమతుల జారీకి కీలక ఆధారం

- జిల్లా చిన్న తరహా ఖనిజాల సర్వే నివేదిక
- జిల్లా ప్రజలు సలహాలు సూచనలు వెబ్సైట్లో నమోదుకు అవకాశం
- 21 రోజుల వరకు వెబ్సైట్లో నమోదు చేయవచ్చు
- భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు

10

## జనం మెచ్చిన లీడర్ మెదక్ ఎమ్మెల్యే

- మెదక్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న యువ నేత
- ఎమ్మెల్యే కు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలాంటివి
- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్
- మెదక్ లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మనోహరాబాద్‌లో రక్తదాన శిబిరం విజయవంతం



7



## 15న ప్రత్యేక లోక్ అదాలత్

- ప్రజలకు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక
- సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించాలి
- ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే రెండు పక్షాలకూ లాభదాయకం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర

11



# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ప్రముఖులు

## తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన నేతలు

**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ పరమపదించిన నేపథ్యంలో శనివారం పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ఎంపీలు, మాజీ మంత్రులు పరామర్శించారు. హరీష్ రావును పరామర్శించిన వారిలో ఎంపీ డీకే అరుణ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు సురేష్ కుమార్, నగేష్, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, ఏపీ మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, వేణు గోపాల కృష్ణ, గాయని మధుప్రియ పరామర్శించారు.

**హరీష్ రావును పరామర్శించిన సిరి బృందం..**

మాజీ మంత్రి హరీష్ రావును సిరి దిన పత్రిక బృందం శనివారం ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సిరి పత్రిక దినదినాభివృద్ధి చెందాలని హరీష్ రావు ఆకాంక్షించారు..















# వైభావంగా శ్రీగాలి పోచమ్మ దేవి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణం లోని రాజంపేట లో శ్రీ గాలి పోచమ్మ దేవి ఆలయం జీర్ణోద్ధారణ విగ్రహ ప్రతిష్టాపన తో పాటు నాగుల దేవి దేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వైభవం గా జరిగింది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గణపతి ఆహ్వానం, స్వస్తి పుణ్యవచనం అఖండ దీపారాధన, రుత్వీకులకు వరాణి సన్మానం, మరియు దేవత మూర్తులకు, జాలాదివాసం, ఫాలదివాసం, ధన్యదివాసం, పుష్పదివాసం, శాయదివాసం, యంత్ర ప్రతిష్ట కార్యక్రమం రాజంపేట అర్చకులు కేసరి నాధ్ జోషి బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అతిదిలుగా టీజీ ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి, సదశివా పేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు చింత సాయి నాథ్, రాజంపేట గాలి పోచమ్మ ఆలయ స్థల దాత కుటుంబ సభ్యులు టేకుల అశోక్ పటేల్, ఆలయ భక్తు బృందం విట్టల్ రెడ్డి, టేకుల భూపాల్,ఆనంద్, పూజారి ప్రభాకర్,సుప్పల శ్రీనివాస్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్ ఉదయ శ్రీ, స్థానిక నాయకులు ప్రభు గౌడ్, లక్ష్మణ్, రాజు, శ్రీధర్ మహేంద్ర, తాండ్ర రాజు, నాగారం సంతోష్, జయరాజు, కృష్ణ, సునీల్ మహిళలు యువత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని గాలి పోచమ్మ అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




# కాంగ్రెస్ అభ్యర్ధిని గెలిపించాలి

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు

**చేగుంట నవంబర్ 01,సిరి న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేగుంట మండల నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు, వారు కాంగ్రెస్ పార్టీ గెలవాలనే సంకల్పంతో, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి షేక్ పేట డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు, ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకం గెలుచుకుందని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్టంలో ప్రజల జీవన విధానం మారిపోయిందని, ప్రతి వర్గం, అభివృద్ధి పథంలో రాష్టం నడుస్తోంది. ఇప్పుడు ఆ అభివృద్ధి జూబ్లీహిల్స్‌కి చేరాలంటే,కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని,నవీన్ యాదవ్ ప్రజల్లో పెరిగిన నాయకుడు. ఆయనకు,ప్రతి ఇల్లు, ప్రతి వీధి తెలిసిన నాయకుడు, ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్ గెలుపు. ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని, వేసిన ఓటు అభివృద్ధి కై నడుస్తుందని అన్నారు, ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి ,చేగుంట మండల యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూవజన నాయకులు సాయికుమార్ గౌడ్,మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సరస్వతి విద్యాపీఠం ట్రస్ట్ కి విరాళం

**హత్నూర, నవంబర్ 01,(సిరి న్యూస్)** శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం ఏర్పాటు కోసం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు రఘువీరా రెడ్డి దేవులపల్లి గ్రామంలోనీ తనకు ఉన్న 2.07 ఎకరాల సొంత భూమిని శ్రీ సరస్వతి విద్యాపీఠం ట్రస్ట్ కి శనివారం విరాళంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం రాష్ట్ర సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసులు , రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి , అదేవిధంగా ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ కార్యవాహా కొప్పుల రవి , మేకల శ్రీకాంత్ , బిజెపి జిల్లా నాయకులు బిట్ల మహేష్ , వరుణ్ , కుమ్మరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**సిద్దిపేట నవంబర్ సిరి న్యూస్)** జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని, సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ నుండి వీర సావర్కర్ చౌరస్తా వరకు బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు,ఎన్ ఎస్ ఎస్ వాలింటర్లు మరియు,అధ్యాపకులు కలిసి ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ విజయ్ కుమారి మాట్లాడుతూ ఐక్యమత్యంగా అందరం కలిసి జాతీయ భావం పెంపొందించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు లెక్చరర్లువిద్యార్థులు పాల్గొన్నారు.




# వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి ఆహ్వానం

**అందోల్ నవంబర్ 1 సిరి న్యూస్ :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మద్విరాజ్ వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ ఏకైక బ్రహ్మంగారి మఠం గా విరజిల్లుతున్న జోగిపేట లో బ్రహ్మంగారి జయంతి మహోత్సవ కార్యక్రమానికి సమస్త జనబాంధువులు, బ్రహ్మంగారి భక్తులు, మఠం అభివృద్ధి దాతలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని గౌరమ్మ అన్నారు.

# ఘనంగా శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజ

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి కరకమలములచే ప్రతిష్ఠ గావింపబడిన శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి అందరూ ప్రతిరోజూ పూజలు చేసుకుంటూ విశేషంగా ఆశ్లేష నక్షత్రం రోజు విశిష్ట పూజలు నిర్వహించాలని 27 సార్లు శ్రీ సప్తసంతాన నాగేశ్వర స్వామియైనమః జపము ఇంటివద్ద చేసుకొని ఈ స్వామికి 9 సార్లు ప్రదక్షిణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా శ్రీ తోపాజి అనంత కిషన్ దంపతులు ప్రతిరోజూ పూజలు చేస్తూ.. శ్రీ మడేల్ మహరాజ్ పూజలు కూడా చేస్తూ.. విద్యాపీఠం ప్రతినిధిగా ఇక్కడ పూజ గావించడానికి శ్రీ మాధవానంద స్వామి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టి జి ఐ సి సి చైర్మన్ నిర్మలా జయప్రకాష్ రెడ్డి, మడేల్ మహరాజ్ స్వామి సేవకులు అంజయ్య, కిషన్ తో పాటు మ్యాడమ్ రాధాకృష్ణ, జూలకంటి బుచ్చిలింగం, కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, జూలకంటి మల్లేశం, ఆమెటి మహేంద్ర, కృష్ణ, కన్నయ్యగారి మనోహర్, కటకం విజయ్ , రవీందర్, గంగేరి శ్రీహరి, సుధాకర్, మొదలగువారు పాల్గొన్నారు. వైదిక నిర్వహణ శ్రీ పవన్ పంతులు బృందం పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణ క్రమశిక్షణ గురించి వీక్లీ పెరేడ్

- ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించి వాహనాలు నడపాలి
- ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యం ఆరోగ్యమే మహాభాగ్యం
- ఆన్ లైన్ గేమ్స్ బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు వెళ్లి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు
- వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్
- విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం
- ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

**సిద్దిపేట, సిరి న్యూస్ :** సిద్దిపేట పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్ పోలీస్ కమిషనర్ ఎస్. యం. విజయ్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, గారు సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ డాగ్ స్క్వాడ్రిల్ ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి, విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం, ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు వెళ్లి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు, మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు.వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. మరియు సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచిం చారు. మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సర్వేసుకు సంబంధించిన మరియు వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజేష్, కార్తీక్, వరప్రసాద్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, మరియు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిద్దిపేట డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# హలో దళితుడా.. ఛలో హైదరాబాద్

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో బయలుదేరిన నాయకులు

**చేగుంట నవంబర్ 1,సిరి న్యూస్:** చేగుంట మండలానికి చెందిన దళితులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోలుపుల రామస్వామి ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలి వెళ్లారు. సీజేఐ బి ఆర్ గవాయిపై దాడిని నిరసిస్తూ.. హలో దళితుడా చలో హైదరాబాద్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునివ్వడంతో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి జరిగి 25 రోజులు గడిచిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, దేనికి నిదర్శనమని, కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలపై మండిపడుతూ నిందితులపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బక్క సాయి బాబా మాదిగ, కొన్మండ శంకర్ మాదిగ, కోమట స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, నవంబర్ 1 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం పునస్కరించుకొని శుక్రవారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది.



ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు కార్తీక మాసం సందర్భంగా అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. చరణ్ ఆంజనేయ శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

# మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**సిద్దిపేట 01 నవంబర్ (సిరి న్యూస్) :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్ల పల్లి కి పంపించమని మిల్లర్ ట్యాగింగ్ చేసుకుని జెనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలపగా వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసే వాళ్ళు సాయంత్రం కుప్పలు చేసుకుని టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యం తడవకుండా ఉంటుందని తేమశాతం వచ్చే వరకు పోలాల వద్ద ఆరబోయడం మంచిదనీ రైతులకు సూచించారు. ఈ రోజు 12 మంది రైతుల ధాన్యం తేమ వచ్చిందని వరి క్లీనింగ్ చేసాక ఎక్కువ మంది లేబర్ నీ పెట్టుకొని గన్నీలలో నింపి ఈ రోజు రాత్రి వరకు లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందికి ఆదేశించారు. తేమ శాతం చెక్ చేశారు. సాయంత్రం వరకు ఆరబోస్తే తేమశాతం వస్తుందని వెంటనే క్లీనింగ్ చెయ్యాలని రైతుకి సూచించారు. సెంటర్ లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి) ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం రాగానే వెంటనే క్లీనింగ్ చేయించి గన్నీలలో నింపి లోడ్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందినీ ఆదేశించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

## ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్

**సిద్దిపేట, సిరి న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు. ఫ్లెక్సీ మరియు ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ కు నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలో మెయిన్ చౌరస్తాల వద్ద మెయిన్ రోడ్డుకు వచ్చి వచ్చి పోయే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు. ఫ్లెక్సీలు పెద్దగా పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సైడ్ పొంటి వచ్చే వాహనాలు ఏర్పడక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. 10 ఫీట్స్ పై ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు, ఫ్లెక్సీలు ప్రభుత్వ స్థలాలలో పెట్టవద్దన్నారు, ఏదైనా ప్రోగ్రాం ఉన్నప్పుడు ప్లెక్సీలు పెడితే ప్రోగ్రాం పూర్తికాగానే ఫ్లెక్సీలు తీసివేయాలని సూచించారు.ప్రజలకు వాహనదారులకు ఇబ్బం ది కలగకుండా మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని లేదంట సిద్దిపేట పట్టణంలో ఉన్న హోర్డింగ్స్ కు ఫ్లెక్సీలు పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. మరియు షాపుల వద్ద కూడా వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని వ్యాపారస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట పట్టణంలో ఉన్న వివిధ ఫ్లెక్సీ షాపుల యజమానులు, వర్కర్స్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు

**నార్సింగి, నవంబర్ 01 (సిరి న్యూస్):** మండలం లోని మెదక్ నియోజకవర్గ గ్రామాలైన శేరిపల్లి, జప్తి శివునూరు లలో మెదక్ శాసనసభ్యుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శేరిపల్లి లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, జప్తి శివునూరు లో మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దీన్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కోసి ఘనంగా నిర్వహించారు. గోవర్ధన్, ఇతర నాయకులు ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్, రుక్మొద్దీన్ మాట్లాడుతూ రోహిత్ రావు ఆయుర్ ఆరోగ్యాలతో తో కలకాలం వర్ధిల్లాలని, జీవితంలో అత్యున్నత పదవులను అధిగమించాలని వారు కోరారు. చిన్న వయస్సు లోనే ప్రజాదరణ పొంది ఎమ్మెల్యే గా గెలిచిన రోహిత్ రావు కు కేబినెట్ లో త్వరలోనే మంత్రి పదవీ వేయించాలని ఆకాంక్షించారు. మెదక్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భారత్, మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహులు, కందరి చిన్న బాబు, జయరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల కృష్ణ, వెంకటేష్, బాలాజీ, నర్సింలు గౌడ్, శ్రీనివాస్ తదితరాలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ

- మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్



**శివంపేట నవంబర్ 1 ( సిరి న్యూస్)** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ మరియు స్నేహితులతో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శివ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తండ్రి మైనంపల్లి హనుమంతరావు బాటలో నడుస్తూ ప్రజాసేవే పరమవదిగా రాజకీయాల్లో సరికొత్త మార్పులకు నాంది పలుకుతున్న యువ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అని అన్నారు. ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శివంపేట మండలం కాంగ్రెస్ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ అన్నారు.

# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం



- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాలయం లో భాగస్వాములు కావాలి
- దేశాయి పేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి నవంబర్ 1 (సిరి న్యూస్)** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ,సీరినేని బాలకిషన్ రావు,కుమారుడు,కుటుంబ సభ్యులు, పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తుమ్మలి చంద్రశేఖర్కుటుంబ సభ్యులు షాపూర్ నగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసీ



**కొల్చారం నవంబర్ 1 ( సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని అసంసాన్పల్లి గ్రామానికి చెందిన దొర రాజా లింగం గౌడ్ 2.రెండు లక్షల రూపాయలు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఎల్ ఓ సి అందజేశారు కొల్చారం గొంతు ఆపరేషన్ కోసం నిమ్స్ హాస్పిటల్ కి వెళ్ళగా దొర ప్రవీణ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గొంతు ఆపరేషన్ కోసం వెంటనే రెండు లక్షల రూపాయలు ఎల్ఓసి అందజేశారు ఈ సందర్భంగా దొర ప్రవీణ్ కుమార్ గౌడ్. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో.డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాజీ ఇంద్రసేనారెడ్డి వైస్ ఎంపీపీ మాజీ సంగమేశ్వర్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాపురం నర్సా గౌడ్ టిఆర్ఎస్ యూత్ యువ నాయకులు గడ్డమీద సతీష్ దొర ప్రవీణ్ కుమార్ గౌడ్ ఎంపిటిసి మాజీ సంఘముల నారాయణ మాజీ ఉప కోరం అధ్యక్షుడు వినోద్ నాయక్ నరేందర్ యాదవ్ నరేందర్ నాయక్ పాల్గొన్నారు

# ఐకేపీ సెంటర్ పరిశీలించిన నాయకులు



**చేగుంట నవంబర్ 1 (సిరి న్యూస్)** చేగుంట కిసాన్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామం లో ఉన్న ఐకేపీ సెంటర్ ను పరిశీలించిన నాయకులు, , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఉన్న పలు గ్రామాలలో అకాల వర్షాల వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,మండలం ఉన్న ప్రతి గ్రామమున ఐకెపి సెంటర్,త్వరగా ప్రారంభం చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు,ఐకేపీ సెంటర్ లొ వడ్ల ను సంచి కి 3కిలోల చొప్పున తరుగు తీసుతున్నారని, తేమ శాతం 17ఉన్న వడ్ల ప్రభుత్వం తీసుకుమాని చెపుతున్న, ఐకేపీ నిర్వాకలు రైస్ మిల్ యాజమాన్యం తో కలిసి 14శాతం ఉంటే నే తీసుకుంటామాని మొండి వైఖరి ఆవలిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు, గత సంవత్సరం పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, ఇవ్వాలని అన్నారు.. జిల్లా కార్యదర్శి మధ్య లక్ష్మి నర్సయ్య, మండల కార్యదర్శి అహిత దివాకర్, మండల అధ్యక్షులు కాషాబోయిన భాస్కర్, ఆర్య సభ్యులు వంజరి శ్రీనివాస్, మహేష్, నల్ల పోచయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెదక్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- **మనోహరాబాద్ లో రక్తదాన శిబిరం విజయవంతం...**





**మనోహరాబాద్, నవంబర్ 1. సిరి న్యూస్** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రమైన మనోహరా బాద్ లో స్థానిక తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లు హాజరై కేక్ కట్ చేశారు. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మైపాల్ రెడ్డి తల్లిదండ్రులైన స్వర్గీయులు శ్రీ లక్ష్మీ రాంరెడ్డి ల పేర ఏర్పాటుచేసిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మైనంపల్లి హనుమంతరావు, ఆంజనేయులు గౌడ్, చిట్కుల కవిత మైపాల్ రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ శిబిరంలో మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి విజయవంతం చేశారు. మైపాల్ రెడ్డి సొంత నిధులతో గ్రామంలో ఏర్పాటు చేసిన బోరుబావిని మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. అలాగే మండలంలోని పాలాట, లింగారెడ్డిపేట గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులను పంపిణీ చేశారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట,నవంబర్ 1: సిరి న్యూస్** ఇటీవల మాజీ మంత్రీ,బిఆర్ఎస్ అగ్ర నాయకులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా చేగుంట బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి హైదరాబాద్ లో ఆయన నివాసం కు చేరుకొని సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం హరీష్ రావును కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి ,మాజీ జడ్పీటీసీ ముందాం శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, పట్నం తానీషా, రాజగోపాల్,శ్రీకాంత్ యాదవ్,మైనారిటీ నాయకులు అలీ, విశ్వేశ్వరరావు, కాషాబోయిన భాస్కర్, శివ, అవుబోతు నాగరాజు,శివనూరి వెంకటేష్,నర్సిములు,వారిలో ఉన్నారు.

# ఇంటి మీద కోతులు

- **ఇంటి ముందర వీధి కుక్కలు**



**వెల్దుర్తి నవంబర్ 01,(సిరి న్యూస్ ):** ఇంటి డోర్ తీయలేం విధుల వెంట నడవలేమంటూ వెల్దుర్తి మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వివరాల్లోకి వెళ్తే వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కోతులు అలాగే కుక్కల బెడద ఎక్కువ ఉందని మండల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో అలాగే మండల కేంద్రంలో పలు వీధులలో వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, నడవడమే కష్ట సాధ్యమైంది. ఎటువైపు నుండి ఏ జంతువు దాడి చేస్తుందో అని తెలియని పరిస్థితి నెలకొంది. ఈ రెండు జంతువుల వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. విధుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతుండగా వాటి దాడులతో పలువురు గాయపడిన ఘటనలు మండలంలో చోటుచేసుకుంటున్నాయి. కొందరు రోగాలకు కూడా గురవుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. మరోవైపు ఇండ్ల పైకప్పులపై, ప్రహరీ గోడలపై, చెట్లపై, అన్నిచోట్ల తిరుగుతున్న కోతులు, పిల్లలపై, మహిళలపై, దాడి చేసే ఘటనలు తరచూ జరుగుతున్నాయి. వెల్దుర్తి మండల కేంద్రంలో హై స్కూల్, అలాగే గ్రామపంచాయతీ, వీధుల్లో, రాత్రి పగలు అని తేడా లేకుండా కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి. రాత్రి అయితే చాలు కుక్కల ఏడుపులు గ్రామ ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయని వాపుతున్నారు. ఇంట్లో ఉన్న గృహిణిలు ఇంటి తలుపులు తీసి బయటకు వెళ్లేని పరిస్థితి నెలకొన్నది. మనుషులపై కోతులు దాడులు చేస్తూ ఇంట్లోనే ఉన్న నిత్యవసర వస్తువులను ఎత్తుకెళ్లడం చేస్తున్నాయి. స్కూల్ విద్యార్థులు అలాగే మహిళలు రోజు ఉదయం బయటకి వెళ్లాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే కుక్కలు వెంబడిస్తాయి కోతులు దాడి చేస్తాయని. మండల గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులను చేతులెత్తి వేడుకుంటున్నారు. ఈ కుక్కల, కోతుల నియంత్రణ చర్యలు తీసుకోవడంతోపాటు కోతులను అరణ్య ప్రాంతాలకు తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు బెడదలు తగ్గకపోతే ప్రజలు రోడ్లపైకి సంచరించటానికీ భయపడి పరిస్థితి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ఎవరైతే ఈ రెండు బెడుదలను పట్టించుకోని ఈ సమస్యకు తగిన పరిష్కారం చేస్తారో అటువంటి వారిని ఎన్నుకుంటామని మండల కేంద్రంలోని అలాగే గ్రామాల్లో ఉన్న ప్రజలు ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులకు తమ డిమాండ్ ను ముక్తకంఠంగా సూచిస్తున్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు ఖాళీ



**చేగుంట నవంబర్ 01,సిరి న్యూస్** మెదక్ జిల్లాలోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయాలలో ఖాళీలు గల అకౌంటెట్, ఎ.యన్.యమ్. ఉద్యోగల భర్తికొరకై (మహిళ అభ్యర్థులు మాత్రమే) దరఖాస్తులు ఆహ్వానించనైనది అని జిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్ అఫీసియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి సమగ్రశిక్ష మెదక్ జిల్లా డా. డి.రాధకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమగ్ర శిక్ష అద్వర్యంలో నడపబడుతున్న కె.జి.బి.వి. విద్యాలయాలలో అకౌంటెట్ (04) ఎ.యన్.యమ్. (05) పోస్టులు ఖాళీగా కలవు. ఇట్టి పోస్టులను కాంట్రాక్ట్ పద్దతిలో నియామకంగావించుటకుగాను అర్హతగల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించనైది తెలిపారు,ఈ పోస్టులకు కావల్సిన విద్యార్హతలు, ఇతర వివరాలకు గాను సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం మెదక్ జిల్లా యందు సంప్రదించగలరు. దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది.10.11.2025 (5.00 PM). జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**కొల్చారం( సిరి న్యూస్)** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని విజన్ ఎన్జీవో సంస్థ నవనీత తెలిపారు. శనివారం అప్పాజీపల్లి లో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విజన్ ఎన్జీవో సమస్త నవనీత మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామ, ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని తెలిపారు బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. విజన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. పనింద్ర కృష్ణ. డాక్టర్ రమేష్ కుమార్. బి ఎల్ ఓ.భా




గ్యలక్ష్మి. అంగన్వాడి టీచర్ పద్మ. ఆశ వర్కర్లు సబిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చేగుంటలో అమానవీయ ఘటన, చితిలోంచి శవాన్ని బయటపడేసిన దుండగులు



**చేగుంట నవంబర్ 01,సిరి న్యూస్** చేగుంటకు చెందిన కర్రె నాగమణి (70) వృద్ధురాలు నిన్న ఉదయం చనిపోగా చేగుంటలోని వైకుంఠధామం లో అంతిమ సంస్కారాలు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈరోజు ఉదయం అంతిమ సంస్కారాల కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులు వైకుంఠధామం వెళ్లి చూడగా సగం కాలిన శవం పై,చితిపై నీళ్లు పోసి శవాన్ని దుండగులు బయట పదవేశారు.మొన్న చనిపోయిన పక్కన ఉన్న చితిలోని శతాధిక వృద్ధురాలు మురాడి నర్సమ్మ తల భాగం లో చితాభస్మం మొత్తం దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ చర్యల పట్ల చేగుంట గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చేగుంట ఎస్. ఐ చైతన్యరెడ్డి ఆదేశానుసారం చేగుంట పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసు వారు దుండగులను పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకొని,భవిష్యత్తులో మరే కుటుంబానికి ఇలా జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.






# తెలంగాణకే తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్



- టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కును తీర్చిదిద్దుతాం
- ప్రకృతి ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ

**మెదక్ ప్రతినిధి /నర్సాపూర్:సిరి న్యూస్** తెలంగాణకే తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్ ను తీర్చిదిద్దినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం మెదక్ ఎంపి రఘునందన్ రావ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి లతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు.ప్రకృతి ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎకో పార్క్ యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు.పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.  పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయని తెలిపారు. కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మెదక్ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుపాలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయీ అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని పార్కు నిర్వాహకులకు సూచించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం లాంటివన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి,  ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కుఎంతగానో దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ పాల్గొన్నారు.



# జనం మెచ్చిన లీడర్ మెదక్ ఎమ్మెల్యే

- మెదక్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న యువ నేత
- ఎమ్మెల్యే కు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలాంటివి
- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్
- మెదక్ లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ లోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మహాదేవాలయమైన చర్చి, పిట్లం బేస్ దర్గా లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ దేశంలోనే అతిచిన్న వయసులోనే ఎమ్మెల్యే గా గెలుపొందిన న గొప్ప లీడర్ డాక్టర్ మైనం పల్లి రోహిత్ అని తెలిపారు.ఎమ్మెల్యే కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాంటివని, మెదక్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని అయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు ఏండ్ల లోనే వందలాది కోట్ల రూపాయలు తీసుకువచ్చి మెదక్ అభివృద్ధి కొరకు కంకణబద్ధుడై పనిచేస్తున్నారని తెలిపారు.మెదక్ అభివృద్ధి విషయంలో ఏలాంటి రాజీ లేకుండా పక్కా ప్రణాళిక తో ఎమ్మెల్యే యాక్షన్ ప్లాన్ తో ముదుకెళ్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే



ఆయురారోగ్యాలతో ఉండి మెదక్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడూరి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, మధుసూదన్ రావ్, బొజ్జ పవన్,దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, శివ రామ కృష్ణ, శంకర్ గౌడ్,బొద్దుల కృష్ణ,మహిపాల్, పరుశరామ్ గౌడ్, సమీ, మహేందర్ రెడ్డి, లల్లూ,గాడి రమేష్, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

**తూప్రాన్, నవంబర్ 1 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ రావెల్లి 9వ వార్డు లో మృతుని కుటుంబానికి మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిటుకుల మైపాల్ రెడ్డి నెల కొల్పిన శ్రీ లక్ష్మీ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మైపాల్ రెడ్డి దంపతులు కవితా మైపాల్ రెడ్డి. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.బొల్ల బోయిన అనిల్ యాదవ్ మృతి చెందన విషయం తెలుసుకున్న నాయకులు. శనివారం  మృతుని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు పద్మ పర్వతాలు ను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు.వీరి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు వెంకటేష్ యాదవ్, పద్మ శశి భూషణ్ రెడ్డి వెంకటరెడ్డి జావేద్ గౌతమ్ గౌడ్ గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే

# రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి

- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** తెలంగాణలో పదేళ్లు కేసీఆర్, ఆంధ్రప్రదేశ్లో పదేళ్లు జగన్, చంద్రబాబులు ముఖ్యమంత్రులుగా ఉండి, కేంద్రంలో బీజేపీకి మద్దతు ఇచ్చినా, అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారు. ఈ విషయాన్ని రెండు రాష్ట్రాల ప్రజలు గమనించాలని అన్నారు. దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని, రాహుల్ గాంధీ మాత్రమే దేశాన్ని ముందుకు నడిపగల నాయకుడని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా అవ్వాలంటే తెలంగాణాలో కనీసం 14 ఎంపీలు, ఆంధ్రప్రదేశ్లో 20 ఎంపీలు గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే తెలంగాణ అభివృద్ధితో పాటు, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతాయని జగ్గారెడ్డి తెలిపారు. భారతదేశం సాఫ్ట్వేర్, ఐటీ రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే దానికి రాజీవ్ గాంధీ కారణం అని, ఆయన వల్లే ఈనాడు కోట్లాది యువత ఉద్యోగాలు పొందుతున్నారని గుర్తు చేశారు. అలాగే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాంలో ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించిందని తెలిపారు. ఈ పదేళ్ల బీజేపీ పాలనలో మహిళలకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు, పేదలకు న్యాయం జరిగిందా, అని ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి, ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన మోడీని ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదని అని మండిపడ్డారు. ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నాయని విమర్శించారు. అదే విధంగా కేసీఆర్, జగన్, చంద్రబాబులు మోడీ నీడలో పాలన చేశారని జగ్గారెడ్డి ఆరోపించారు. దేశం మారాలంటే 300 కాంగ్రెస్ ఎంపీలను గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని, మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ మరియు ఆయన కుటుంబం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.





# గీతంలో విజయవంతంగా ముగిసిన 'గస్టో'

- **విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాల ప్రదానం**

**పటాన్‌చెరు నవంబర్ 1, (సిరి న్యూస్)** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ నిర్వహించిన అంతర్‌విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా ఉత్సవం, 2025-26, క్రీడాతత్వం, సమష్టి కృషి, అజేయమైన క్రీడా స్ఫూర్తితో విజయవంతంగా ముగిసింది. ఇది కేవలం ఒక ఆటల పోటీలుగానే కాక, ఓర్పు, ఐక్యత, అవిశ్రాంతంగా రాణించాలనే తపనల పండుగగా సాగింది. ఉత్కంఠ భరితమైన ప్రారంభ మ్యాచ్ నుంచి ఉత్సాహభరితమైన చివరి క్షణాల వరకు, టోర్నమెంట్ అద్భుతమైన విన్యాసాలు, ఉత్కంఠ భరితంగా ఆయా క్రీడలను ప్రదర్శించడమే గాక, ఇందులో పాల్గొన్న వారందరి పై చెరగని ముద్ర వేసింది. ఈ టోర్నమెంటులో దాదాపు 60 విశ్వ విద్యాలయాలు, కళాశాలల కు చెందిన 120కి పైగా క్రీడా జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.(గస్టో అంటే కేవలం గెలవడం, లేదా ఓడిపోవడం కాదని, ఇది పట్టుదల, స్నేహం, క్రీడల ద్వారా జీవితం లోని గొప్ప పాఠాలను నేర్చుకోవడంగా నిర్వాహకులు అభివర్ణించారు. జీవితంలోని ప్రతి రంగంలోనూ బృంద కృషి, అంకితభావం, క్రీడా. స్ఫూర్తి యొక్క విలువలను ముందుకు తీసుకెళ్లాలని వారు అభిలషించారు. ఇది విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.(గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి విజేతలకు క్రీడా ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

**కబడ్డీ: విజేత సీఎంఆర్‌జెక్. రెండో స్థానం గీతం**

**త్రోబాల్: విజేత జీఎన్ఐటీఎస్, రెండో స్థానం గీతం**

**బ్యాడ్మింటన్:**

పురుషులుసింగిల్స్

విజేత గీతం, రెండో స్థానం కేఎల్ యూ-హైదరాబాదు

పురుషులుడబుల్స్: విజేత. కేఎల్ యూ-హైదరాబాదు. రెండో స్థానం గీతం

మహిళలుసింగిల్స్: విజేత సీబీఐటీ, రెండో స్థానం ఐపీఈ

మహిళలుడబుల్స్: విజేత గీతం, రెండో స్థానం సీబీఐటీ

మిక్స్ డ్ డబుల్స్ విజేత ఐపీఈ, రెండో స్థానం వోక్సన్

**టేబుల్ టెన్నిస్:**

పురుషులుసింగిల్స్ విజేత వీఎస్ఆర్ వీజేఐటీ, రెండో స్థానం బిట్స్ - హైదరాబాదు

పురుషులుడబుల్స్ విజేత బిట్స్-హైదరాబాదు, రెండో స్థానం ట్రిబుల్ ఐటీహైదరాబాదు

మహిళలుసింగిల్స్: విజేత జీఎన్ఐటీఎస్, రెండో స్థానం కేఎంసీఈ

**మహిళలుడబుల్స్: విజేత కేఎంసీఈ, రెండో స్థానం జీఎన్ఐటీఎస్**

మిక్స్ డ్ డబుల్స్ విజేత వీఎన్ఆర్ వీజేఐటీ, రెండో స్థానం గీతం. గస్టో 2025-26ని మరపురాని అనుభవంగా మార్చడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. గస్టో-2027ను మరింత ఉన్నతంగా, సాటిలేని ఉత్సవంగా, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే సిసలైన వేదికగా నిలపాలని అభిలషిస్తూ, ఈ వేడుకలను ముగించారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే

# ఆరోగ్యకరమైన జీవన విధానం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణములో భాగంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. విభాగాలు, ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రవీణ తెలిపినారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణము ఉన్నప్పుడే ప్రజల జీవన విధానం సక్రమంగా ఉంటుంది అని, ఆరోగ్యకరమైన జీవన విధానములో పరిసరాల ప్రభావము ప్రధానమైనదని తెలిపినారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా ఆధునిక ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగంగా పరిసరాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యముతో కళాశాలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రము చేసి చెత్తాచెదారం తొలగించడం జరిగిందని తెలిపినారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటూ వ్యాధులు ప్రభలవని, జీవన విధానము ఆరోగ్యకరంగా ఉండి, ఉత్పాదకత శక్తి పెరిగి దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, కావున పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని తెలిపినారు. యువత ఆరోగ్యవంతమైన పరిసరాలపై దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఉందని, విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, అదేవిధంగా సేవా భావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, ఇతర అధికారులు, ఎన్సిసి క్యాడెట్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- **ఎస్ఎఫ్ఐ జిల్లా ఎర్రోళ్ల మహేష్**




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. లేనియెడల 4వ తేదీ రోజున మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు, శ్రీనివాస్, నర్సింహులు, రాజు, రాకేష్, సందేశ్, నాయకురాలు, మమత, కవిత, అనిత, మల్లేశ్వరీ, అఖిల్, నవనీత, తదితరులు పాల్గొన్నారు.



- డ్యాం సెఫ్టీ నిబంధనలు పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలి
- మంజీర నీటిని కాలుష్యం నుండి కాపాడాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

## సింగూర్ ప్రాజెక్ట్, మంజీర బ్యారేజీలకు

# మరమ్మత్తులు చేపట్టాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్ మహానగరానికి, మెదర్, నిజామాబాద్ జిల్లాలకు త్రాగు నీటిని అందిస్తున్న సింగూర్ ప్రాజెక్ట్, మంజీరా బ్యారేజ్ మరమత్తులు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ యస్.ఈ పోచమల్లు కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ సామర్థ్యం 30 టిఎంసీలు ఉండగా ప్రస్తుతం మరమత్తుల కారణంగా 17 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుందన్నారు. ఈ కాలంలో అధికారుల నిర్లక్ష్యం వలన సుమారు 240 టిఎంసీల నీరు వృధాగా పోయిందన్నారు.ఈ ప్రాజెక్ట్ క్రింది సాగు కావాల్సిన సుమారు 40వేల ఎకరాలు కాలేదన్నారు.ప్రాజెక్ట్ పైన జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాలకు మంచినీటితో పాటు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయన్నారు. వీటిపై వేలాది మంది రైతులు, ప్రజలు ఆధారపడి ఉన్నారు. సెంట్రల్, రాష్ట్ర డ్యాం సేఫ్టి అధికారులు నివేదికలు ఇచ్చినా ఇరిగేషన్ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. మరమత్తులకు తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు. సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ, కుడి కాల్వల పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టు మరమ్మతుల సందర్భంగా జిల్లాకు ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు. మంజీరా నది పరిశ్రమ వ్యర్థ పదార్థాలతో కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేపలు, పశువులు మృత్యువాతపడుతున్నాయని, పంటలు నాశనమవుతున్నాయని అన్నారు.గుర్రపుడెక్క పెద్దఎత్తున పెరుగుతుందన్నారు.సంగారెడ్డి జిల్లాకు గుండెకాయలాంటి మంజీర నదిని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు యం.నర్సింలు, రేవంత్, కృష్ణ, అశోక్, ప్రవీణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్త అవసరం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో భారతీయ సంచార నిగం లిమిటెడ్ వారి సహకారంతో కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఎస్ఎన్ఎల్ ఐటి సబ్ డివిజనల్ ఇంజనీర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు వివిధ రూపాలలో ఉంటున్నాయని, ప్రధానంగా యువత సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు బారిన పడి ప్రధా ప్రమాదాలు కొని తెచ్చుకోరాదని తెలిపినారు. మన ఫోన్లకు వచ్చే అపరిచితుల కాల్స్ ను లిఫ్ట్ చేయరాదని, అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు వ్యక్తులకు సంబంధించి ఎటువంటి వ్యక్తిగత సమాచారాన్ని అడగవని, కాబట్టి ఎవరైనా మన వ్యక్తిగత సమాచారాన్ని అడిగినట్లయితే వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. మన ఫోన్లకు వచ్చే ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్ ను ఎటువంటి సందర్భాలలో ఓపెన్ చేయరాదని, ఒకవేళ ఓపెన్ చేస్తే మన ఫోన్ హ్యాక్ అయి ఫోన్లోని వ్యక్తిగత సమాచారము సైబర్ నేరస్తులకు చేరుతుందని, అప్పుడు మనము ప్రమాదములో పడి మన బ్యాంకులో ఉన్న డబ్బును గాని, మన వ్యక్తిగత జీవనాన్ని గాని పణంగా పెట్టవలసిన అవసరం వస్తుందని తెలిపినారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన బిఎస్ఎన్ఎల్ సైబర్ సెక్యూరిటీ అధికారి రవికుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఈ కాలములో సాధారణమైనవని, మనము సైబర్ నేరాల బారిన పడినప్పుడు పోలీస్ డిపార్ట్మెంట్ ను సత్వరమే సంప్రదిస్తే వాటి నుంచి తప్పించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమములో వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి జ్యోతి, అభ్యాపకులు ఉమామహేశ్వరి, ఇతర వాణిజ్య శాఖ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





## రాయికోడ్ పోలీసు స్టేషన్, హద్నూర్ సర్కిల్

# కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం నాడు రాయికోడ్ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, రాయికోడ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, సీజ్ చేసిన క్రైమ్ వెహికిల్స్ ను తనిఖీ చేస్తూ తగు సూచనలు చేయడం జరిగింది. స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇన్వెస్టిగేషన్ లో సందేహాలుంటే, ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్-2 మ్యాప్ లో నమోదు చేయాలని, ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీటర్ లను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచి, తరుచూ తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి సాగు, రవాణ, ప్రభుత్వ పంపిణీ బియ్యం (పి.డి.ఎస్ రైస్) అక్రమ రవాణా జరగకుండా ముమ్మర వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారి ఆయా గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తూ సమాచారాన్ని, అసాంఘిక కార్య కలాపాలపై నిఘా ఉంచాలని అన్నారు. సైబర్ నేరాల అదుపునకు విద్యాసంస్థలలో, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, డైల్ -100 కాల్స్ కు బ్ల్యూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది త్వరితగతిన స్పందించి, నేరాస్థలానికి చేరుకోవాలని, త్వరగా ఘటన స్థలానికి చేరుకోవడం వలన నేరం తీవ్రతను తగ్గించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛంధంగా సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని ఎస్.హెచ్.ఓ సూచించడం జరిగింది. స్టేషన్ రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు బాగుందని, ఎస్.హెచ్.ఓ చైతన్య కిరణ్, సిబ్బందిని ఎస్పి అభినందించారు. ఈ వార్షిక తనిఖీ లలో భాగంగా ఎస్పి వెంబడి జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, ఇన్స్పెక్టర్ హన్మంతులు ఉన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ ఎం. శివకుమార్

**ఝరాసంగం నవంబర్ 1 (సిరి న్యూస్):** ప్రభుత్వం నాఫెడ్ అద్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు,ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. శనివారం ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకులపల్లి పీఏసీఎస్ సెంటర్‌లో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోయాబీన్ పంటకు ప్రభుత్వం క్వింటాల్‌కు 5328 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాలలో పంటను విక్రయించి లబ్ధిపొందాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాంతమ్మ, డైరక్టర్లు అనంత్‌రామ్‌గౌడ్, శ్రీనివాస్, రాంచందర్, ఆలయ కమిటి మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, ఏఓ వెంకటేశం, ఏఈఓ వేదా, సొసైటీ సీఈఓ శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.









# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో రివిజన్ పురోగతిని సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్నికల సిబ్బందితో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాను ఆధారంగా తీసుకుని 2025 ఓటర్ల జాబితాను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేసి, ఓటర్లను నాలుగు కేటగిరీలుగా (ఏ, బి, సి డి) విభజించినట్లు తెలిపారు. కేటగిరీ ఏ లోని ఓటర్లను బి ఎల్ ఓ యాప్ ద్వారా ధృవీకరిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల ఓటర్ల నిర్ధారణ పూర్తయిందని, మిగిలిన 12 లక్షల ధృవీకరణను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య అధికారులతో మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ,బి ఎల్ ఓలు, బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు సమన్వయంతో కేటగిరీ ఏ ఓటర్లను యాప్ ద్వారా ధృవీకరణ ,కేటగిరీ సి, డి ఓటర్లను కేటగిరీ ఏ కు అనుసంధానం చేసే పనిని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఆర్‌డీఓలు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుమతుల జారీకి కీలక ఆధారం

- జిల్లా చిన్న తరహా ఖనిజాల సర్వే నివేదిక
- జిల్లా ప్రజలు సలహాలు సూచనలు వెబ్సైట్లో నమోదుకు అవకాశం
- 21 రోజుల వరకు వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు
- భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని చిన్నతరహా ఖనిజాల మైనింగ్, క్వారీ లీజుల మంజూరుకు అవసరమైన పర్యావరణ అనుమతుల జారీకి కీలక పత్రంగా ఉపయోగపడే జిల్లా సర్వే నివేదికను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు గనులు, భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కొత్త క్వారీ లీజులు మంజూరు చేయాలన్నా, ఇప్పటికే నడుస్తున్న లీజుల పునరుద్ధరణ చేయాలన్నా పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ పరిశీలనలో, ఈ సర్వే నివేదిక కార్యదీపికగా, రిఫరెన్స్ డాక్యుమెంట్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు రూపొందించిన ఈ నివేదికలో జిల్లా ఖనిజ వనరులు, ఉన్న క్వారీ లీజుల వివరాలు, భౌగోళిక స్వరూపం, వాతావరణంచర్షపాతం, వాగులు-నదులు, అటవీ ప్రాంతాలు ఇలాంటి సమగ్ర సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు. ప్రజలు ఈ నివేదికపై తమ అభిప్రాయాలు, సూచనలు 21 రోజుల్లోగా సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం అందిన సూచనలను పరిశీలించి అంతిమ జిల్లా సర్వే నివేదికను ఎస్‌ఈఐఏ ఏకు పంపనున్నట్లు చెప్పారు.

# హెటిరో నుండి మా గ్రామాన్ని కాపాడండి

- శోకంలో దోమడుగు గ్రామస్తులు
- హెటిరో పరిశ్రమ మూసివేయండి.. మా గ్రామాన్ని కాపాడండి





**గుమ్మడిదల రూరల్ , నవంబర్ 1 ( సిరి న్యూస్ )** హెటిరో పరిశ్రమను మూసివేయాలని దోమడుగు గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి పారిశ్రామికవాడలోని హెటిరో యూనిట్ 1 పరిశ్రమ కారణంగా దోమడుగు గ్రామ ప్రజలు కాలుష్య సమస్యలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో శనివారం దోమడుగు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బొంతపల్లి పారిశ్రామిక వాడలోని హెటిరో యూనిట్ 1 పరిశ్రమ కారణంగా దోమడుగు గ్రామ ప్రజలు తీవ్ర కాలుష్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా నల్లకుంట చెరువు నీరు పూర్తిగా ఎరుపు రంగులోకి మారి కాలుష్యమయంగా ఉందని వారు తెలిపారు. ఈ పరిశ్రమ కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ అధికారులు స్పందించి హెటిరో యూనిట్ 1 పరిశ్రమను మూసివేసి తమ గ్రామాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.లేకుంటే భారీ స్థాయిలో పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ నాయకులు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును

# పరామర్శించిన జైపాల్ నాయక్



**చౌటకూర్ నవంబర్ 1 (సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించిన విషయం విధితమే శనివారం ఉదయం ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని చౌటకురు మండల్ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ శనివారం కోకాపేటలో హరీష్ రావు నివాసానికి వెళ్లారు. ఆయన తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావును ఓదార్చి తన ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, మఠం బిక్షపతి ఎంపిటిసి సుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ నాయక్, అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు స్వాగతం పలికిన నేతలు



**పటాన్ చెరు, నవంబర్, 1, (సిరి న్యూస్)** రామచంద్రపురం తహసిల్దార్ గా బదిలీ పై వచ్చిన బాధ్యతలు స్వీకరించిన సరస్వతిని శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మెన్, సంగారెడ్డి జిల్లా బి జె పీ కౌన్సిల్ సభ్యులు బలరాం శాలువాతో సత్కరించి, పూల బొకే తో శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సోమేశ్ యాదవ్, విజయ్ కుమార్, తుకారం, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**అందోల్ నవంబర్ 1 (సిరిన్యూస్)** రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావును అందోల్ బిఆర్ఎస్ నాయకులు శనివారం ఉదయం పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించిన విషయం విధితమే శనివారం ఉదయం అందోల్ నియోజకవర్గ పరిధిలోని అందోల్ జోగిపేట మున్సిపాలి పరిధిలో ఉన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిసి కోకపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావును ఓదార్చితన ప్రగడ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీర భద్ర రావు, మాజీ కౌన్సిలర్ పుర్ర ప్రవీణ సంతోష్, మొగులయ్య, శివకుమార్, తుడుం రాజు, బట్ట చెన్ను, తుపురపు సురేష్, బబ్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- మాదకద్రవ్యాలఅక్రమ రవాణాపై కఠిన చర్యలు
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిని మాదకద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు. నషా ముక్త భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి కె.లలితా కుమారి తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు మిషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న వారి వివరాలను హెల్ప్‌లైన్ 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఖాసిం బేగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, దివ్యాంగుల శాఖ సిబ్బంది, నషా ముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలకు కార్తీక శోభ

- దీపాల కాంతులతో శివాలయాలు
- ఆలయాల వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు



**గుమ్మడిదల, నవంబర్ 1 (సిరి న్యూస్):** హరిహరులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసం ప్రారంభమవ్వడంతో పారిశ్రామిక వాడలోని ఆలయాలలో ఆధ్యాత్మిక కాంతులతో నిండుకుంది. కార్తీక మాసంలో తొలి సోమవారం, శనివారం నాడు తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాలకు తరలివచ్చారు. ఓం నమో శివాయ హర హర మహాదేవ నినాదాలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగగా ఆలయాల చుట్టూ భక్తులతో కిటకిటల్ల కిటకిటలాడింది. శైవ క్షేత్రాలలో ఒకటైన శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయం శివాలయం కావడంతో కార్తీకమాసం భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. వేకువ జాము నుంచే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. కుటుంబ సమేతంగా భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని అభిషేకాలతో పాటు కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అర్చకులు వేదమంత్రాల నడుమ భక్తులకు రుద్రాభిషేకాలతో పాటు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు . కార్తీక మాసం కావడంలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తున్నారు. సాయంత్రం సంధ్య వేళలో మహిళలు కార్తీక దీపంలతో ఆలయ ప్రాంగణాన్ని వెలుగుమయంగా మారుస్తున్నారు. దీపారాధన అనంతరం వారు ఆకాశదీపాలను వెలిగించి భక్తి భావంతో శివ పూజలు నిర్వహిస్తున్నారు. దీప జ్యోతుల కాంతి తోపాటు భజన కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో సదుపాయాలు కల్పించడంలో ఆలయ కమిటీ ని ఏర్పాటు చేశారు .

# 15న ప్రత్యేక లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర






**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 1 (సిరి న్యూస్):** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర శనివారం జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. 15 నవంబర్ 2025న జరగబోయే ప్రత్యేక లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు, కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి-కమ్-చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికారం శ్రీమతి జి.భవాని చంద్ర అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి బి.సౌజన్య కూడా పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు లైజన్ అధికారులు, జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. గౌరవనీయ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ పోలీసు అధికారులకు సూచిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సయోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ సంబంధిత మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. మహిళా, కుటుంబ, పొరుగు లేదా సామాజిక వివాదాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, లైజన్ అధికారి సమన్వయ బిందువుగా వ్యవహరించి కేసుల వివరాలు, పక్షాల సమాచారం మరియు కేసు స్థితి గురించి కోర్టు న్యాయ సేవా అధికారికి తక్షణం తెలియజేయాలని సూచించారు. ప్రజలకు లోకఅదాలత్ సౌకర్యాలు, ప్రయోజనాలు సయోధ్య ద్వారా లభించే న్యాయం గురించి అవగాహన కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను లోకఅదాలత్‌లో తమ కేసులు పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు. చైర్‌పర్సన్ పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ, ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆమె ప్రత్యేక లోకఅదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, బ్యాంకు రికవరీ మరియు ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకూ లాభదాయకం అవుతుందని, ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతియుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం మరియు నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోకఅదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు గరిష్టంగా సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించి లోకఅదాలత్‌కు పంపించేందుకు, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా గౌరవనీయ చైర్‌పర్సన్ పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా న్యాయ సేవా అధికారం తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ కేసులు లోకఅదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.